


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

20 శుక్రవారం నవంబర్ 2026 పేజీలు: 3

డిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దాం!

నెమ్మాది వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా కార్యదర్శి



కోదాడ - నవంబర్ 19 (సత్యనిష్ఠ) కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1,2, 3 తేదీల్లో సిఐటియు ఆధ్వర్యం లో జరిగే ఆక్యుపై డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. గురువారం నాడు కోదాడ స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కె వెంకట నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, బత్తుల సుధాకర్ లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదిస్తూ నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు పొందడానికి అవకాశం కల్పించే విధానాలు అవలంబిస్తు ఊన్నారన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మి ఉద్యోగ కార్మికలను కుదించి కట్టు బానిసలుగా చేస్తున్నారన్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా మోదీ సర్కారు పై ప్రజా తిరుగు బాటు మొదలైందని నెమ్మాది తెలియ జేశారు. కార్మిక చట్టాలు కాపాడు కోరకు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటం కొరకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున డిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నెమ్మాది కోరారు.

కల్మలచెరువు జిల్లా ఉన్నత పాఠశాలలో డిస్టిక్ అకాడమిక్ ప్యానెల్ బృందం ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, బోధనా విధానాలపై సమీక్ష



సత్య నిష్ఠ గరిడేపల్లి: గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు జిల్లా ఉన్నత పాఠశాలను గురువారం డిస్టిక్ అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలో అమలవుతున్న అభ్యసన ఉన్నతి కార్యక్రమాల పురోగతి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, అకడమిక్ నిర్వహణ, డిజిటల్ నిర్వహణ, ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లతో పాటు పాఠశాలకు సంబంధించిన పలు కీలక అంశాలను బృందం సమగ్రంగా పరిశీలించింది. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ టీం ఇన్‌చార్జి, నోడల్ అధికారి మండవ ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడుమర్తి వీరబాబు, బృంద సభ్యులు జాఫర్, బూర వెంకటేశ్వర్లు, సైదులు, జానకిరాములు, మండవ సైదులు, ఆనంద్ భాస్కర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

- **ఇందిరా చిత్రపటానికి ఘన నివాళి**
- **తరతరాలకు స్ఫూర్తి ఇందిరా గాంధీ**
- **పేద రోగులకు అన్నదానం ప్రారంభం**
- **లయన్స్ క్లబ్ సేవ అభినందనీయం**
- **ఆసుపత్రి అవసరాలు తీరుస్తా..**

ఎమ్మెల్యే హామీ



దేవరకొండ, 19 నవంబర్ (సత్యనిష్ఠ) దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ తన నాయకత్వంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించి, తరతరాలకు స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో రోగులు, వారి సహాయకులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ వారు ఇందిరా గాంధీ జయంతి నాడు పేద రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆ తరువాత ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రి అవసరాలు తెలుసుకొని, వాటిని తీర్చటానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చి, ఆసుపత్రిలోని రోగులకు మరియు వారి వెంట ఉండే సంరక్షకులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, అల్లంపల్లి నర్సింహా, ఎం.ఏ. సిరాజ్ ఖాన్, వడత్యా దేవేందర్ నాయక్, హనుమంతు వెంకటేష్, దొంతినేని వెంకటేశ్వర్ రావు, కిన్నెర హరి కృష్ణ, ముత్యాల సర్వయ్య, మహమ్మద్ నవీద్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో 100 మందికి నూతన పెన్షన్లు మంజూరు

- **ఇందిరమ్మ జయంతి సందర్భంగా ప్రొసీడింగ్ కాపీల పంపిణీ**
- **లబ్ధిదారులకు కేక్ కట్.. విందు భోజనం**
- **తిప్పర్తి గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్**



తిప్పర్తి, నవంబర్ 19 (సత్యనిష్ఠ) తిప్పర్తి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రైతు వేదిక వద్ద గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి, కేక్ పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ కేటగిరీలకు సంబంధించి మొత్తం 115 పెన్షన్ దరఖాస్తులను పరిశీలించగా, 100 మందికి పెన్షన్లు మంజూరయ్యాయి. వీటిలో 43 వితంతు పెన్షన్లు, 30 దివ్యాంగుల పెన్షన్లు, 25 గీత కార్మికుల పెన్షన్లు, ఒక చేనేత కార్మికుల పెన్షన్, ఒక ఒంటరి మహిళ పెన్షన్ ఉన్నాయి. ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి, వారికి ఆత్మీయంగా విందు భోజనం అందించారు. అనంతరం లబ్ధిదారులను సత్కరించి, ఇందిరమ్మ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్, తిప్పర్తి పంచాయతీ కార్యదర్శి షఫీ, మాజీ ప్రజాప్రతినిధులు, పాశం నరేష్ రెడ్డి, రొట్టెల రమేష్, జాకెట్ మోషా, కిన్నెర అంజి, ప్రశాంత్, నలపరాజు శ్రీనివాస్ ఎల్లయ్య, బాబర్, ఉప సర్పంచ్ నూకల దేవకమ్మ, వార్డు సభ్యులు లవ్వికెట్టి కలమ్మ, నలపరాజు సందీప్, వంగూరి సుజాత, ఊదరి రాజ్యం, మాడపల్లి శిరీష, తుమ్మల నాగరాజు, కిన్నెర రవి, సంధ్య, నవీన్ రెడ్డి, రేణుక, గ్రామ పెద్దలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ టోర్నమెంట్‌కు వర్షిణి ఎంపిక

- **జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ**
- **చర్లపల్లిలో ఈ నెల 21, 22 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు**
- **వర్షిణిని అభినందించిన పాఠశాల బృందం**



తిప్పర్తి, నవంబర్ 20 (సత్యనిష్ఠ)తిప్పర్తి జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీలలో తిప్పర్తి పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని జేరిపోతుల వర్షిణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికైంది. మంగళవారం నాడు నల్గొండ పట్టణంలోని ఎస్.ఎస్. పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొన్న వర్షిణి తన క్రీడా నైపుణ్యంతో సెలెక్టర్లను ఆకట్టుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 21 మరియు 22 తేదీలలో నల్గొండ జిల్లా చర్లపల్లిలోని సెయింట్ మేరీ పాఠశాల వేదికగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ టోర్నమెంట్‌లో వర్షిణి నల్గొండ జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన జేరిపోతుల వర్షిణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), ఉపాధ్యాయ బృందం మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహణ



కోదాడ – నవంబర్ 19 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధి లోని శ్రీ కొల్లు పాపయ్య చౌదర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహ భరిత భాగ స్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయునిగా నక్క నరసింహ, జిల్లా విద్యాశాఖా ఆధికారిగా పల్లపు మహేష్, కలెక్టర్‌గా కోట మనోజ్ వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో విద్యా బోధన నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ బోధన లోని అనుభ వాలను తెలుసు కున్నారు. నాయకత్వ లక్షణాలు, బాధ్యతా యుతమైన విధుల నిర్వహణ, పరిపాలనా వ్యవస్థపై అవగాహన పెంపొందించు కున్నారు. ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది. ముగింపు సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు రఘు శ్రీదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభి నందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ పూర్తియితే.. దరఖాస్తు చేసుకోవాలి



కోదాడ – నవంబర్ 19 (సత్యనిష్ఠ) ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ పూర్తయిన విద్యా వంతులు దరఖాస్తు చేసు కోవాలని ఎమ్మెస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు ని కలిసిన పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ 2027 వ సంవత్సరంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో డిగ్రీ పూర్తి చేసుకున్న తమ బంధువులు, సహచరులు యం ఎల్ సి ఓటు నమోదు చేసుకునేలా తన వంతు కృషి చేయాలని కోదాడ మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు ని గురువారం నాడు కోదాడ లో కలిసి కరపత్రం అందజేశారు. యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీ ఈ వో యస్ యస్ రావు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ

- **ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.**
- **ఏఎంసీ చైర్ పర్సన్ ఏపూర్ తిరుపతమ్మ సుధీర్.**



కోదాడ – నవంబర్ 19 (సత్యనిష్ఠ) భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, దివంగత స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుక లను కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు మోతే అనంతగిరి మునగాల చిలుకూరు కోదాడ నడిగూడెం తో పాటు పలు గ్రామ శాఖల అధ్యక్షుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పందిరి వెంక రెడ్డి అధ్యక్షతన గురువారం ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్స్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన విశేష సేవలను స్మరించు కున్నారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా దేశ సమగ్రతను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గరీబీ హటావో" నినాదంతో పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారని, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకుల జాతీయీకరణ చేశారని అన్నారు. ఆహార కొరతను తీర్చడానికి హరిత విప్లవాన్ని ప్రోత్సహించి రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. భూసంస్కరణల చట్టం ద్వారా పేదలకు భూములు పంపిణీ చేశారని, అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ ప్రతిష్టను ఇనుమడింప జేయడమే కాకుండా, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ద్వారా దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని అన్నారు. నేటి తరం నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి జూలూరు వీరాచారి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్య నారాయణ, వార్డు సభ్యులు దున్న లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, సెల్ షాపూర్ కిషోర్ గుంజ శ్రీకాంత్, కిషోర్, సైదులు, రవి, శ్రీరాముల వెంకన్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రినేత్ర హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ,19 నవంబర్ (సత్యనిష్ఠ): దేవరకొండ పట్టణంలోని తాటికోల్ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమా నికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకు డు జటావత్ సాయికుమార్‌కు హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ంగా ప్రారంభించిన ఈ త్రినేత్ర హోటల్ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, అల్లంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రాయిస్, మండల పార్టీ అధ్యక్షులు మరుపాకల సురేష్ గౌడ్, హనుమంతు సాయి చంద్ర, గుద్దేటి మాదవి సత్యం, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరి కృష్ణ, స్థానికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

- **ఉక్కు మహిళ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి**
- **బ్యాంకుల జాతీయీకరణ సాహసోపేత సంస్కరణ**
- **విద్యార్థులచే జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ**



నల్లగొండ, నవంబర్ 19 (సత్యనిష్ఠ)నల్లగొండ: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ పవిత్ర వాణి కర్ష మాట్లాడుతూ భారత ఉక్కు మహిళగా ప్రసిద్ధిగాంచిన ఇందిరా గాంధీ ప్రధానమంత్రి గా చేసిన సేవలను కొనియాడారు. నెహ్రూ తర్వాత అంతటి సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి చేసిన సేవలు గణనీయమైనవని ప్రశంసించారు. భారతదేశాన్ని అన్ని రంగాలలో రాణించేలా వారు గావించిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ షేక్ సుల్తానా మాట్లాడుతూ దేశంలో పలు సంస్కరణలు చేపట్టడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని, బ్యాంకులను జాతీయం చేయడం, రాజభరణాల రద్దు వంటి సాహసోపేతమైన సంస్కరణలను తీసుకురావడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, సిహెచ్ రజిత, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. సుజాత, వైస్ ప్రిన్సిపల్ ఎ. మణెమ్మతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.